## అడ్విలింగాల్ జెడ్పిహెచ్ఎస్ లో విద్యార్థులకు సైకిళ్లు, క్రీడా సామగ్రి పంపిణీ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్18/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని అడవిలింగాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలుస్తూ గత కొన్ని సం వత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దాత పెరిక హరికృష్ణ - చండీప్రియ ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులకు అండగా నిలుస్తూ, వారి అమ్మ పెరిక భాగ్యవతి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .గత రెండేళ్లుగా విద్యార్థులకు స్టడీ చైర్స్, స్కూల్ బ్యాగు లు, షూస్, వాటర్ బాటిల్స్ అందజేస్తున్న ఆయన, ఈ ఏడాది విద్యార్థులకు హౌస్ వైజ్ టీ షర్ట్స్, ట్రోజర్స్, వాలీ బాల్, వంటి క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు.దీనితో పా టు పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వ రకు మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ప్రత్యేకం గా సైకిళ్లు అందజేసి ప్రోత్సహించారు. విద్యార్థులలో ఆ త్మవిశ్వాసం పెంచడంతో పాటు చదువు, క్రీడలలో ముం దుండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వి ద్యాధికారి రాజులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడుశివ నరసింహరావు, ఉపాధ్యాయులు బి.విజయ్ కుమార్, సిద్ధిరామగౌడ్,జె.రమేష్, జి.శ్రీధర్, ఏ. మురళీమోహన్, చిన్న గంగారం రాజమణి, ఎన్. విజయ్ కుమార్, స్వప్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత హరి కృ ష్ణ సేవలను గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా పోషణ మాసోత్సవాలు

**పిల్లలకు పౌష్టికాహారం ఆవశ్యకతపై అవగాహన.**



కా వమా రె డ్డి జి ల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 18/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామం అంగ న్వాడి కేంద్రం ఆధ్వర్యంలో రుద్రారం, మత్తమాల, జంగ మాయిపల్లి అల్మాజీపూర్ బ్రాహ్మణ పల్లి అంగన్వాడి కేం ద్రాల్లో శుక్రవారం పోషణ మాసోత్స వాలను ఘనంగా ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మత్త మాల సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న హాజర య్యారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు, ఆ రేళ్లలో చిన్నారులకు, తల్లులకు పౌష్టికాహారం పై అవగా హన కల్పించారు. పిల్లలు తల్లులు ఆరోగ్యంగా ఉండా లంటే మంచి పోషకాహారం తీసుకోవాలని, రక్తహీనత ని వారణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొద టి 1000 రోజులు బిడ్డ ఎదుగుదలకు చాలా కీలకమని అన్నారు. అనంతరం మల్కాపూర్ సర్పంచ్ కొండ యోగి తా మధు ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వా డీ కేంద్రాల టీచర్లు, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా కప్ ట్రోఫీలు వచ్చేస్తాయి..

**అగార్కర్‌పై త్వరలోనే నిర్ణయం..!**

భారత పురుషుల సీనియర్ క్రికెట్ జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్(ూాయిఊ ూాస్త్రుతీఝితీ) భవితవ్యంపై వస్తున్న ఊగాహానాలపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా (ణవజుంఊ ఝుఊనెఖు) ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. త్వరలోనే అగార్కర్‌పై నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్న సైకియా.. దుబాయ్‌లో ఉండిపోయిన ఆసియా కప్ ట్రోఫీలు త్వరలోనే బీసీసీఐ కార్యాలయానికి వస్తాయని స్పష్టం చేశాడు. బీసీసీఐ 95వ వార్షిక సమావేశం అనంతరం కార్యదర్శి దేవజిత్ సైకియా మీడియాతో పలు విషయాలు వెల్లడించాడు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీ కాలం ముగియనున్నందున త్వరలోనే నిర్ణయ తీసుకుంటామని ఆయన తెలిపాడు. 'అగార్కర్ కాంట్రాక్టు ముగియడానికి ఇంకా సమయం ఉంది. క్రికెట్‌లో 15 రోజుల సమయం అనేది చాలా పెద్దది. సరైన సమయంలో మేము నిర్ణయం తీసుకుంటాం. మీకు కచ్చితంగా తెలియజేస్తాం' అని పేర్కొన్న బీసీసీఐ కార్యదర్శి.. దుబాయ్‌లోనే ఉండిపోయిన ఆసియా కప్ ట్రోఫీలపైనా స్పందించారు.

'ఎప్పుడు అనేది చెప్పలేను కానీ, మన జట్లు గెలుపొందిన రెండు ఆసియా కప్ ట్రోఫీలు బీసీసీఐ కార్యాలయానికి వచ్చేస్తాయి' అని ఆయన చెప్పారు. ఇక భారత పురుషుల జట్టుకు ఫీల్డింగ్ కోచ్‌గా సుభాదీప్ ఘోష్‌ను తాత్కాలిక కాలానికి నియమించామని, అతడి పనితీరును పరిశీలిస్తామని సైకియా వెల్లడించాడు.

**రెండూ అక్కడే..**

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం.. భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. ఆటగాళ్లు కరచాలనం చేసుకోవడం ఆపేయగా.. ఏసీసీ చీఫ్‌గా ఉన్న పీసీబీ అధ్యక్షుడు మొహ్సిన్ నక్వీ చేతుల మీదుగా ఆసియా కప్‌ను తీసుకునేందుకు టీమిండియా నిరాకరించింది.

# ఆసియా హంగామా.. నేటి నుంచి ఆసియా గేమ్స్

- 45 దేశాల నుంచి 11 వేల క్రీడాకారులు పోటీ
- భారత్ నుంచి బరిలో 501 మంది
- హాంగ్జౌ 106 పతకాల రికార్డును దాటడమే లక్ష్యం




నగోయా: ఆసియా ఖండంలోనే అతిపెద్ద క్రీడా సంబురం, భారత క్రీడాకారులు స్వర్ణకాంతులు.. వెండి వెలుగులు.. కంచు మోతలు మోగించే మెగా క్రీడోత్సవం రానే వచ్చింది. 20వ ఎడిషన్ ఆసియా గేమ్స్‌కు జపాన్‌లోని పారిశ్రామిక నగరం నగోయా సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. శనివారం అట్టహాసంగా జరిగే ప్రారంభోత్సవంతో మెగా గేమ్స్ హంగామా అధికారికంగా షురూ కానుంది. ఒలింపిక్స్ కంటే ఎక్కువ క్రీడలు (43 విభాగాల్లో) ఉన్న ఆసియాడ్‌లో 45 దేశాల నుంచి దాదాపు 11 వేల మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు. 2022 హాంగ్జౌ ఆసియాడ్‌లో నాలుగో స్థానంలో నిలిచి సాధించిన చారిత్రాత్మక 106 పతకాల రికార్డును తిరగరాయాలనే పట్టుదలతో భారత్ ఈసారి 501 మంది అథ్లెట్లతో కూడిన భారీ బృందాన్ని 37 ఆటల్లో బరిలోకి దింపుతోంది. 2036 నాటికి ప్రపంచ టాప్-10 క్రీడా దేశాల్లో ఒకటిగా, 2047 నాటికి టాప్-5లో నిలవాలనే భారత్ సుదీర్ఘ లక్ష్యానికి ఈ ఆసియా క్రీడోత్సవం ఒక కీలకమైన పరీక్షగా నిలవనుంది. ఎన్నో ఆశలతో నగోయా చేరుకున్న భారత అథ్లెట్లు ఇరుకైన గదులు, పోటీలకు సుదూర ప్రాంతాల్లోని అరకొర వసతులతో ఎదురైన ఇబ్బందులను పక్కనబెట్టి తమ దృష్టిని మైదానంలో ప్రదర్శనపై కేంద్రీకరించారు. అక్టోబర్ 4వ తేదీ వరకు ఈ మెగా ఈవెంట్ జరగనుంది.

**అథ్లెటిక్స్, షూటింగ్‌పై భారీ ఆశలు**

భారత పతకాల వేటలో అథ్లెటిక్స్, షూటింగ్ విభాగాలు కీలక పాత్ర పోషించనున్నాయి. వరుసగా రెండుసార్లు పసిడి నెగ్గిన స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా గాయం కారణంగా దూరమైనప్పటికీ 74 మందితో కూడిన భారత అథ్లెటిక్స్ దళం కొండంత ఆశలతో ఉంది. షాట్‌పుట్‌లో తజిందర్‌పాల్ సింగ్ తూర్ హ్యాట్రిక్ స్వర్ణం సాధించాలని పట్టుదలతో ఉన్నాడు. మురళీ శ్రీశంకర్ (లాంగ్ జంప్), గుల్వీర్ సింగ్ (డిస్టెన్స్ రన్), రోహిత్ యాదవ్ (జావెలిన్), తేజస్విన్ శంకర్ (డెకాథ్లాన్), యర్రాజి జ్యోతి (100 మీటర్ల హర్డిల్స్), ప్రవీణ్ చిత్రవేల్ (ట్రిపుల్ జంప్) పసిడి రేసులో ముందున్నారు.

గత ఎడిషన్‌లో 6 గోల్డ్ సహా 29 మెడల్స్ సాధించిన అథ్లెటిక్స్ విభాగం నుంచి భారత్ మరోసారి ఆ స్థాయి ప్రదర్శన ఆశిస్తోంది. ఇక, షూటింగ్‌లో ఒలింపిక్ డబుల్ మెడలిస్ట్ మను భాకర్, గత ఆసియాడ్‌లో స్వర్ణం, మూడు రజతాలు నెగ్గిన తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నారు. వీళ్ల నేతృత్వంలోని 30 మంది షూటర్లు పతకాలపై గురి పెట్టారు. అంతర్జాతీయ షూటింగ్ ఈవెంట్లలో అదరగొడుతున్న భారత్‌కు ఈ మెగా గేమ్స్‌లో చైనా షూటర్ల నుంచి గట్టి పోటీ ఎదురుకానుంది.

# పేటమాలపల్లిలో గణేష్ ఉత్సవాల బహుమతుల ప్రదానం



భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 18 / అక్షరం న్యూస్ : అశ్వారావుపేట మండల పరిధిలోని పేటమాలపల్లిలో వినాయక చవితి వేడుకల సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల బహుమతుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అల్లాడి వెంకన్న బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, అల్లాడి వెంకట రామారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన సీనియర్, జూనియర్ జట్లకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా విన్నర్ కప్స్‌తో పాటు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల్లో భాగంగా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు, ప్రముఖులు, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గోల్డ్ లోన్ పేరిట భారీ మోసం

- అశ్వారావుపేటలో వెలుగులోకి వచ్చిన వ్యవహారం
- సీఎస్‌బీ బ్యాంకు ఎదుట బాధితుల ఆందోళన.. విచారణకు పోలీసుల హామీ




భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 18 / అక్షరం న్యూస్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో గోల్డ్ లోన్ పేరిట భారీ మోసం జరిగినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. సుమారు రూ.3 నుండి 4కోట్ల విలువైన బంగారం వ్యవహారంలో పలువురు ఖాతాదారులు మోసపోయినట్లు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. నమ్మకంతో తమ బంగారాన్ని అప్పగించామని, ప్రస్తుతం ఆ బంగారం ఎక్కడ ఉందో తెలియక తీవ్ర ఆందోళన చెందుతున్నామని బాధితులు తెలిపారు.

**ఉద్యోగిపై నమ్మకంతో బంగారం అప్పగింత**

గతంలో శ్రీరామ్ ఫైనాన్స్‌లో పనిచేసిన ఓ ఉద్యోగిని నమ్మిన పలువురు ఖాతాదారులు తమ బంగారాన్ని అతనికి అప్పగించినట్లు సమాచారం. గోల్డ్ లోన్ ఇప్పిస్తామని, రుణ ప్రక్రియను తామే చూసుకుంటామని నమ్మబలికి బంగారం తీసుకున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.

అనంతరం సదరు వ్యక్తి ఆ బంగారాన్ని సీఎస్‌బీ బ్యాంకులో తాకట్టు పెట్టి రుణాలు పొందినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు తెలియకుండానే బంగారాన్ని తాకట్టు పెట్టారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**బంగారం బ్యాంకులో ఉందా.. బయట అమ్మేశారా?**

తమ నుంచి తీసుకున్న బంగారం ప్రస్తుతం బ్యాంకులోనే ఉందా? లేక బ్యాంకులో తాకట్టు పెట్టిన తర్వాత బయట ఎక్కడైనా విక్రయించారా? అనే అనుమానాలతో బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నమ్మకంతో అప్పగించిన తమ బంగారం పరిస్థితి ఏమిటో తెలియక భయపడుతున్నామని వారు వాపోతున్నారు.

తమ బంగారాన్ని ఎక్కడ తాకట్టు పెట్టారు, ఎవరి పేరుతో రుణం తీసుకున్నారు, ప్రస్తుతం ఆ బంగారం సీఎస్‌బీ బ్యాంకులోనే ఉందా లేదా అనే విషయాలపై వెంటనే స్పష్టత ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ బంగారాన్ని బ్యాంకు నుంచి విడిపించి బయట విక్రయించి ఉంటే తమ పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

**బ్యాంకు ఎదుట బాధితుల బైఠాయింపు**

తమ బంగారం పరిస్థితిపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ బాధితులు సీఎస్‌బీ బ్యాంకు ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. తమకు సంబంధించిన బంగారం, రుణాల వివరాలపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఈ వ్యవహారంలో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న శివ సుబ్రహ్మణ్యాన్ని బాధితులు నిలదీసినట్లు తెలిపారు. తమ బంగారం ఎక్కడ ఉందో, రుణాల పరిస్థితి ఏమిటో చెప్పాలని కోరగా తన వద్ద డబ్బు లేదని సమాధానం చెప్పినట్లు బాధితులు పేర్కొన్నారు. దీంతో బాధితుల్లో మరింత ఆందోళన నెలకొంది.

**రూ.3 నుండి 4కోట్ల వరకు బంగారం వ్యవహారం?**

ఈ వ్యవహారంలో పలువురు ఖాతాదారులకు సంబంధించిన బంగారం ఉన్నట్లు బాధితులు చెబుతున్నారు. ఒక్కొక్కరి నుంచి తీసుకున్న బంగారం విలువ కలిపి సుమారు రూ.3 నుండి 4కోట్ల వరకు ఉండవచ్చని అనధికారిక సమాచారం. అయితే అసలు ఎంత మొత్తంలో బంగారం తాకట్టు పెట్టారు? దాని విలువ ఎంత? ఎంత మొత్తంలో రుణాలు పొందారు? అనే అంశాలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

బ్యాంకు రికార్డులు, రుణ ఖాతాలు, బంగారం తాకట్టు వివరాలు, సంబంధిత పత్రాలను పరిశీలిస్తేనే వాస్తవ పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**ఫిర్యాదు అందితే పూర్తి స్థాయిలో విచారణ**

ఈ ఘటనపై ఇప్పటివరకు తమకు ఎలాంటి అధికారిక ఫిర్యాదు అందలేదని స్థానిక ఎస్సై యయాతి రాజు తెలిపారు. బాధితుల నుంచి లిఖితపూర్వక ఫిర్యాదు అందిన వెంటనే పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని చెప్పారు.

బంగారం ఎవరి వద్ద నుంచి తీసుకున్నారు, ఎక్కడ తాకట్టు పెట్టారు, ఏ పేరుతో రుణాలు పొందారు, రుణ మొత్తం ఎంత, ప్రస్తుతం బంగారం ఎక్కడ ఉంది, ఈ వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉంది అనే అంశాలను విచారణలో పరిశీలించనున్నట్లు పోలీసులు తెలిపారు. విచారణలో వాస్తవాలు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**బాధితుల్లో తీవ్ర ఆందోళన**

తమ జీవితకాలంలో కూడబెట్టుకున్న బంగారాన్ని నమ్మకంతో అప్పగించామని, ఇప్పుడు దాని ఆచూకీపై అనుమానాలు తలెత్తడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని బాధితులు వాపోతున్నారు. తమ బంగారం సురక్షితంగా ఉందో లేదో వెంటనే తేల్చాలని, బంగారం తమకు తిరిగి అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ఈ వ్యవహారంలో అసలు ఎంతమంది బాధితులు ఉన్నారు? ఎంత మొత్తంలో బంగారం తాకట్టు పెట్టారు? రుణాలు ఏ విధంగా పొందారు? ప్రస్తుతం ఆ బంగారం బ్యాంకులోనే ఉందా? లేక ఇతర లావాదేవీలు జరిగాయా? అనే విషయాలపై పోలీసుల విచారణలో స్పష్టత రావాల్సి ఉంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609